బోనం.. సంబరం

బోనాల పర్వదినం సందర్భంగా ఆదివారం పలు కాలనీలలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు, నిర్వహించారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో బోనాల వేడుకల్లో పాల్గొన్నారు.


కనకదుర్గ దేవాలయంలో బోనమెత్తిన పట్నం సునీతా మహేందర్‌రెడ్డి


మన్సూరాబాద్‌లోని పోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్


కుమ్మరి బస్తీలో..


అమ్మవారిని దర్శించుకున్న బాలాపూర్ నారాయణ కళాశాల విద్యార్థులు


మన్సూరాబాద్ పోచమ్మ దేవాలయంలో..


కటకోనికుంట కాలనీలో ..


చంపాపేట నల్ల, ఎర్ర పోచమ్మ ఆలయంలో..


చంపాపేట క్రికెట్ క్లబ్ ఆవరణలో..


బీఎన్‌రెడ్డినగర్‌లో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి


క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు


కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలో ..


పాపిరెడ్డి కాలనీలో బోనాలతో మహిళలు


పోచమ్మ దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



గడ్డిఅన్నారంలో కార్పొరేటర్ బద్దం ప్రేమమహేశ్వర్‌రెడ్డి దంపతులు


వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి


మన్సూరాబాద్ పోచమ్మ దేవాలయంలో..


సైదాబాద్ మూడుగుళ్ల వద్ద...


హస్తినాపురం నల్లపోచమ్మ దేవాలయం వద్ద..


కొత్తపేట డివిజన్ భరత్‌నగర్‌కాలనీలో ..


సరూర్‌నగర్ శ్రీపురం కాలనీ నల్లపోచమ్మకు బోనాలు సమర్పిస్తున్న భక్తులు


మలక్‌పేటలో పూజలు చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్


మలక్‌పేట సీనియర్ నేత బొక్క గోవర్ధన్‌రెడ్డి సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు


కుటుంబ సమేతంగా బోనాలతో యూత్ కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సంఘిరెడ్డి


సాయినగర్ పోచమ్మ ఆలయంలో.. ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి


మూసారంబాగ్ రాజరాజేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు


జయదుర్గా మాత ఆలయంలో పూజల్లో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, భూమేష్


విష్ణునగర్ నల్లపోచమ్మ దేవాలయం వద్ద శివసత్తులు, పోతురాజుల విన్యాసాలు


అమ్మవారి ఘటం ఎత్తుకున్న గౌతం పోతురాజు


ఆర్‌కేపురంలో అమ్మవారి దర్శించుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


పట్టువస్త్రాలు తీసుకోస్తున్న ఏసీపీ వెంకన్న

విద్యార్థుల సందడి



చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ హనుమాన్‌నగర్ కాలనీలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఆదివారం ఫ్రెషర్స్‌డే వేడుక ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సంగీతానికి అనుగుణంగా విద్యార్థులు డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల ఈ విధంగా ఉన్నాయి. టమోటా (లోకల్) ఒక కిలో రూ.27, (618 రకం) రూ.27, వంకాయ రూ.40, బెండ రూ.28, పచ్చిమిర్చి రూ.50, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.19, క్యారెట్ రూ.35, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.40, ఉల్లిగడ్డ రూ.39, గోకరకాయ రూ.33, దోసకాయ రూ.15, సొర కాయ రూ. 11, పొట్లకాయ రూ.15, అరటి కాయ రూ.10, చిక్కుడుకాయ రూ. 65, అర్వి రూ.40, మునగ రూ.60, చిలుకడ దుంప రూ.45, బీట్‌రూట్ రూ.25, కీర రూ.19, బీన్స్ రూ.70, క్యాప్సికమ్ రూ.45. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే వర్తిస్తాయని సంబంధిత అధికారులు తెలిపారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి


జంగయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: గొల్లూరు మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంద జంగయ్య(66) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. 1995–2000 సంవత్సరంలో సర్పంచ్‌గా పని చేశారు. గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. టీడీపీ నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి బీఆర్ ఎస్ పార్టీలో పని చేస్తున్నారు. జంగయ్య మరణ వార్తా విన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిలు గొల్లూరులోని ఆయన స్వగృహానికి చేరుకొని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సర్పంచ్‌గా మంద జంగయ్య నిస్వార్థంగా, అవినీతికి తావులేకుండా గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేశారని, అపదలో ఉన్నవారికి అండగా ఉంటూ సహాయ సహకారాలు అందించేవారని సబితారెడ్డి, తీగల కృష్ణారెడ్డి కొనియాడారు. అనంతరం వారి కుమారులు మంద దర్శన్, శ్రీరామ్‌లతో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘుమారెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చంద్రయ్య, మాజీ సర్పంచ్‌లు హరినాథ్‌గౌడ్, మనోహర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అంబయ్య, నాయకులు నందుపల్లి కుమార్, ఆనంద్, బాల్‌రాజ్, రాజు,పోషయ్య,హరి, చిన్నా, లడ్డూ పలువురు పాల్గొన్నారు.

వాటర్‌వర్క్స్‌లో బదిలీలు

చాదర్‌ఘాట్: చంచల్‌గూడ జలమండలి డీజీఎంగా మురళీ మనోహర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదే విధంగా అజంపురా డివిజన్ జలమండలి జూనియర్ టెక్నికల్ అధికారి టి.మహేష్ సాహెబ్‌నగర్ డివిజన్–10కు బదిలీ అయ్యారు. అతని స్థానంలో ఎవరినీ నియమించలేదు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మహేష్‌కు వీడ్కోలు పలికారు.

ముగిసిన ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో


ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన స్టాల్స్

మన్సూరాబాద్: తెలంగాణ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫొటోటెక్ సంయుక్త ఆధ్వర్యంలో మన్సూరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్‌లో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో ఆదివారం ముగిసింది. చివరి రోజు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే హుస్సేన్, వ్యవస్థాపక అధ్యక్షుడు సంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఫొటోటెక్ అధినేత అభిమన్యురెడ్డి, శైలేందర్, జయమాధురి, తులసి, విజయలక్ష్మి, శారద, జంగారెడ్డి, నరేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, మాధవరెడ్డి, లింగమూర్తి, లాలయ్య, నేతాజీ, జయేందర్‌రెడ్డి, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు


బాలుడిని అప్పగిస్తున్న పోలీసులు

హస్తినాపురం: తప్పిపోయిన బాలుడిని చేరదీసిన వనస్థలిపురం పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ వై.అశోక్‌రెడ్డి తెలిపిన మేరకు.. కృష్ణానగర్‌కాలనీలో పండ్ల షాపులో సంగీత నిషత్, బాల్‌దేవ్ నిషత్ దంపతులు పనిచేస్తున్నారు. వీరి కుమారుడు వేద్ నిషత్ (3) షాపునుండి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. స్పందించిన ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేసి బాలుడిని గుర్తించారు. అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు.

ముగిసిన శతరుద్ర సహిత శత చండీయాగం



లాలాపేట: లోక కల్యాణార్థం తార్నాకలోని నాగార్జుననగర్ కమ్యూనిటీహాల్ ఆవరణలో మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న శతరుద్ర సహిత శత చండీయాగము ఆదివారం ముగిసింది. చివరి రోజు గణపతి పూజ, మంటప ఆరాధనలు, చండీ పారాయణం, చండీ హోమం నిర్వహించారు. వేదాంత నర్సింహమూర్తి, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు, మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పాతబస్తీలో అమ్మవారి ఘటాల ఊరేగింపు

చార్మినార్: పాతబస్తీలో సోమవారం జరిగే అమ్మవారి ఘటాల ఊరేగింపునకు ఉత్సవాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సామూహిక ఊరేగింపు సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని భాగ్యనగర్ మహంకాళి బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు.

సాయంత్రం 6 గంటలకు చార్మినార్ దాటేటట్లు..

అమ్మవారి ఘటాల ప్రారంభ ఊరేగింపు సోమవారం సా.6 గంటలకు చార్మినార్ దాటేటట్లు దక్షిణ మండలం పోలీసులు కార్యాచరణను రూపొందించారు. ఈ మేరకు నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉత్సవాల నిర్వాహకులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అక్కన్న మాదన్న ఆలయ ఘటం ఊరేగింపు 3.30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5.15 గంటలకు హిమ్మత్‌పురా చౌరస్తాకు..6 గంటలకు చార్మినార్ కట్టడం చేరుకునే విధంగా తమతో సహకరించాలని పోలీసులు నిర్వాహకులకు సూచించారు. అలాగే మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయ ఘటం ఊరేగింపు సాయంత్రం 4 గంటలకు బయలుదేరి 6 గంటలకు చార్మినార్ చేరుకోవాలని పోలీసు అధికారులు కోరారు.

నేడు ట్రాఫిక్ ఆంక్షలు..

సోమవారం నిర్వహించనున్న అమ్మవారి ఘటాల సామూహిక ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి. దక్షిణ మండలంలోని చార్మినార్, మీర్‌చౌక్, ఛత్రినాక, ఫలక్‌నుమా తదితర ఏసీపీల పరిధిలో సోమవారం మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ ట్రాఫిక్ ఆంక్షాలు అమలులో ఉంటాయని నగర అదనపు ట్రాఫిక్ పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ తెలిపారు.

మూసారంబాగ్‌లో చోరీ

8.5 తులాల బంగారు గాజులు మాయం

మలక్‌పేట: పడక గదిలో దాచిపెట్టిన బంగారు గాజులు, నగదు చోరీకి గురైన సంఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... డాక్టర్ ఆయేషా ఫర్వీన్ మూసారంబాగ్‌లో నివాసం ఉంటున్నారు. ఈనెల 24 తేదీన ఇంట్లో పడకగదిలో దాచిపెట్టిన 8.5 తులాలు బంగారు గాజులు (బంగారు గాజులు–6, రూబీ పొదిగిన బంగారు కంకణం–1) రూ.17,500 నగదు కన్పించలేదు. బంగారు గాజుల విలువ రూ. 3,57,000 ఉంటుందని, ఇంట్లో పనిమనిషి మీద అనుమానం వ్యక్తం చేస్తూ ఈనెల 26 తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చోరీకి పాల్పడిన వారిని ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 2007–08బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో మంగల్‌పల్లిలోని ఆదిత్య కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత వారు ఒకే చోట కలిసి తమ కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆ నాటి మధుర జ్ఞాపకాలను స్మరించుకుకున్నారు. స్కూల్లో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. 16 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొప్పు జంగయ్య, రాఘవచారి, లక్ష్మారెడ్డి, వేణుగోపాల్, గోవింద్, దూస జంగయ్య, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.